

దోమ మండలంలోని బాస్‌పల్లికి చెందిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం


పరిగి/మహ్మదాబాద్, నవంబర్ 2 : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తెలిపారు. గురువారం పరిగిలో దోమ మండలం బాస్‌పల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, హరీశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్, బీజేపీ నాయకులు చిన్న మల్లయ్య, యాదయ్య, రాములు, తిరుమలేశ్, నరేశ్‌తోపాటు 15 మంది, మహ్మదాబాద్ మండలం మంగంపేట్‌కు చెందిన బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 50 మంది, కులకచర్ల మండలం ముజాహిద్‌పూర్ నుంచి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, పెంటయ్య, ప్రవీణ్, కృష్ణ, ఆంజనేయులు, శ్రీనివాస్‌తోపాటు 20 మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనే రాష్ర్టానికి శ్రీరామరక్ష అన్నారు. కార్యక్రమంలో దోమ జడ్పీటీసీ కొప్పుల నాగారెడ్డి, ఎంపీటీసీ రాములు, షఫీ, బీఆర్‌ఎస్ కులకచర్ల మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, పెంటయ్య, సర్పంచులు శ్రీనివాస్, ఆంజనేయులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ ఎంపీపీ, మాజీ ఎంపీటీసీలతో ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు

## అభివృద్ధిని కాంక్షిస్తూ గులాబీ గూటికి

కొడంగల్, నవంబర్ 2 : కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన వారంటీ లేని గ్యారంటీలను నమ్ముకోకుండా బీఆర్‌ఎస్ సాధిస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో భారీగా చేరుతున్నారని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దౌల్తాబాద్ మాజీ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ భీముడు, వార్డు సభ్యులు ఈశ్వరప్ప, రఘువర్ధన్‌రెడ్డి, మాణిక్యప్ప, ఫకీరప్ప, లక్ష్మణ్, రామప్ప, హుస్సేన్, శ్రీనివాస్, కృష్ణ, మొగులప్ప, బస్సప్ప, వెంకటప్ప, గోపాల్, కృష్ణ, శేఖర్, నరేశ్, తోక భీముడు, నర్సింహులు, చిన్న మల్కప్ప, రామకృష్ణ, మొగులప్ప, బాలప్ప, బీజేపీ నాయకులు శివ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు చిన్నప్ప తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరిన ప్రతిపక్షాల నాయకులు

## బీఆర్‌ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా..

వికారాబాద్, నవంబర్ 2: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, వికారాబాద్‌లో గులాబీ జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధంగా ఉన్నారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో జిల్లా పబ్లిక్ వాయిస్ ఫోరమ్ వ్యవస్థాపకుడు పి.అశోక్ 500 మంది అనుచరులతో కలిసి బీ ఆర్‌ఎస్‌లో చేరారు. మండలంలోని రాళ్లచిట్టంపల్లి, గోదాంగూడ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కమాల్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు కమాల్ రెడ్డి, సురేశ్, రవిశంకర్, గౌసొద్దీన్, నర్సింహులు, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి

మహేశ్వరం, నవంబర్ 2: బీఆర్‌ఎస్‌లోకి రోజురోజుకూ వలసలు కొనసాగుతున్నాయని ప్రజలు బీఆర్‌ఎస్‌కు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం, గంగారం, చిన్న తూప్ర గ్రామాలకు చెందిన నాయకులు అధికసంఖ్యలో మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన మహేశ్వరం నాయకులు

# మా ఎజెండా.. బీఆర్ఎస్ జెండా


**సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం వైపు.. మా చూపు**

- ఇబ్రహీంపట్నంలో టీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు చక్రపాణితో పాటు వివిధ గ్రామాల నుంచి 550మంది బీఆర్‌ఎస్‌లో చేరిక
- వికారాబాద్‌లో 500 మంది నాయకులు..
- పరిగి నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన 100 మంది గులాబీ తీర్థం
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో భారీగా బీఆర్‌ఎస్‌లో చేరికలు
- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి.. మరింత ప్రగతిని సాధిస్తాం
- హామీ ఇస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, కొప్పుల మహేశ్ రెడ్డి, మెతుకు ఆనంద్, పంజుగుల రోహిత్‌రెడ్డి

## మంచాలలో టీడీపీ ఖాళీ

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 2 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు చింతకింది చక్రపాణి, మంచాల మండలం మాజీ ఎంపీపీ మంకు ఇందిరతో సహా వందలాది మంది తెలుగుదేశంతో పాటు ఇతర పార్టీల నాయకులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో గురువారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మంచాల నుంచి చక్రపాణి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైకు ర్యాలీగా ఇబ్రహీంపట్నంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం వీరంతా ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. దీంతో మంచాల మండలంలో తెలుగుదేశం పార్టీ దాదాపు ఖాళీ అయింది. ఈ సందర్భంగా నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు చక్రపాణి, మాజీ ఎంపీపీ మంకు ఇందిర మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి మంచిరెడ్డి కిషన్‌రెడ్డితోనే సాధ్యమని భావించి తామంతా బీఆర్‌ఎస్‌లో చేరినట్లు తెలిపారు. గత 15ఏండ్లుగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకొచ్చారని తెలిపారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ ఫలాలను రాజకీయాలకతీతంగా అర్హులందరికీ అందించారన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి సాధిస్తారనే నమ్మకంతోనే బీఆర్‌ఎస్‌లో చేరుతున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేసి నియోజకవర్గంలో తన గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే కిషన్ రెడ్డి కోరారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన టీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు చక్రపాణి, మాజీ ఎంపీపీ ఇందిర తదితరులు

### బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

ఇబ్రహీంపట్నంరూరల్ : మండల పరిధిలోని పోల్కంపల్లిలో కాంగ్రెస్, సీపీఎం నాయకులు, యాచారం మండలం ధర్మన్నగూడ, తమ్మలోనిగూడ గ్రామాలకు చెందిన నాయకులు 500 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. పెద్దఅంబర్‌పేట మున్సిపల్ బీజేపీ మోర్చా మహిళా అధ్యక్షురాలు రసమల్ల శ్రీదేవీయాదగిరితో పాటు 50మంది బీజేపీ నాయకులు, తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని కొహెడకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే చేరిన నాయకులతో మాట్లాడారు.



ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన తాండూరు వాసులు

## దూసుకుపోతున్న కారు

తాండూరు, నవంబర్ 2: తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలో కారు స్పీడ్‌తో దూసుకుపోతున్నది. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు బీఆర్‌ఎస్ శ్రేణులు చేస్తున్న ముమ్మర ప్రచారంతో పార్టీకి ప్రజలు అనూహ్య మద్దతు పలుకుతున్నారు. గురువారం తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ పార్టీకే ఓటు వేసి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. బంగారు తెలంగాణ సాధనకు, తాండూరు అభివృద్ధికి తమతో మద్దతుగా బీఆర్‌ఎస్‌లో చేరిన ప్రజలకు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, భార్య ఆర్తిరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతించారు.

### సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

తాండూరు రూరల్ : సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తెలిపారు. గురువారం తాండూరు మండలం, కరణ్‌కోట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ హేమంత్‌కుమార్, ఎంపీటీసీ వసంత్‌కుమార్, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.